మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :284 శనివారం ఆగష్టు 8 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH


# నీట్ లీక్‌లో నిపుణుల పాత్ర

- ●సీబీఐ ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు
- ●ప్రశ్నలు కంఠస్థం చేసి బయటకు తరలింపు
- ●కోచింగ్ కేంద్రాల ద్వారా విద్యార్థులకు చేరవేత
- ●20 వేల పేజీల ఆధారాలు కోర్టుకు సమర్పణ



న్యూఢిల్లీ, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం 94 పేజీలతో రూపొందించిన నివేదికలో ప్రశ్నపత్రం లీకేజీకి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీతో అనుబంధం ఉన్న ముగ్గురు సబ్జెక్టు నిపుణులే ప్రధానంగా బాధ్యత వహించినట్లు పేర్కొంది. ప్రశ్నపత్రాల రూపకల్పన ప్రక్రియలో భాగస్వాములైన ఈ నిపుణులు తమకు ఉన్న ప్రాప్యతను దుర్వినియోగం చేసి గోప్య సమాచారాన్ని బయటకు చేరవేసినట్లు దర్యాప్తులో తేలిందని వెల్లడించింది. సీబీఐ గుర్తించిన నిందితుల్లో పీవీ కులకర్ణి, మనీశ్ మాంధారే, మనీషా హవల్దార్ ఉన్నారు. వీరిలో కులకర్ణి రసాయన శాస్త్రం, మాంధారే వృక్ష శాస్త్రం, హవల్దార్ భౌతిక శాస్త్ర విభాగాలకు చెందిన నిపుణులు. ప్రశ్నపత్రాల తయారీ సమయంలో వీరు ప్రశ్నలను కంఠస్థం చేసుకుని, అనంతరం వాటిని చీటీలపై రాసుకున్నట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. కొన్ని ప్రశ్నలకు సంబంధించిన అంశాలను పాఠ్యపుస్తకాలలో గుర్తులు పెట్టి భద్రపరిచినట్లు కూడా సీబీఐ వెల్లడించింది. ప్రశ్నల రూపకల్పన, అనువాద విభాగాలకు ఈ నిందితులకు ప్రత్యక్ష ప్రాప్యత ఉండటంతో గోప్య సమాచారాన్ని 2

## సంగారెడ్డిలో శాఖల పనితీరుపై సమీక్ష




- ◆దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన సమావేశం
- ◆వైద్యం, విద్య, తాగునీటిపై ప్రత్యేక చర్చ
- ◆నకిలీ వైద్యుడి ఘటనపై మంత్రి ఆగ్రహం
- ◆రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం కావాలని ఆదేశం

2

## వర్షంలోనూ ప్రజల మధ్య మంత్రి



- ○పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయి పర్యటన
- ○ఏదులాపురం అభివృద్ధికి రూ.100 కోట్లు
- ○కాలనీల సమస్యలపై అధికారులకు ఆదేశాలు
- ○టీ కొట్టు వద్ద ప్రజలతో మమేకం

2

## చేనేత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- ❑మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా వేడుకలు
- ❑100కుపైగా చేనేత స్టాల్స్ ప్రారంభం
- ❑కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కార గ్రహీతలకు సత్కారం
- ❑నేతన్నలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

2

## టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్‌గా కిరణ్ కుమార్



- ●నియామకంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు
- ●ఢిల్లీలో బీఆర్ఎస్‌పై విమర్శలు
- ●తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపు
- ●తెలంగాణ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా కమిటీ చైర్మన్‌గా నియమితులైన చామల కిరణ్ కుమార్ తనపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కే.సి. వేణుగోపాల్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరుస ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా సామాజిక మాధ్యమాలకే పరిమితమైన పార్టీగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసత్య ప్రచారాలు నిర్వహిస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. గత పదేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు వంటి అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ ప్రచారం చేస్తున్నారని 2

## ముల్లపెరియార్‌పై సీఎం వివరణ



- ■రైతుల ప్రయోజనాలపై ప్రత్యేక చర్చ
- ■కురువై సాగుకు మద్దతు చర్యల వివరణ
- ■తమిళనాడు ప్రభుత్వ చర్యలపై ప్రకటన
- ■నీటి అంశాలపై ప్రభుత్వ స్పష్టీకరణ

2

## చేనేతకు రాష్ట్రపతి ప్రశంసలు

- -జాతీయ చేనేత పురస్కారాల ప్రదానం
- -రాష్ట్రపతి భవన్‌లో ఘన వేడుకలు
- -చేనేత వారసత్వాన్ని కొనియాడిన ద్రౌపది ముర్ము
- -యువత కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలని పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై సంత్ కబీర్ చేనేత పురస్కారాలు, జాతీయ చేనేత పురస్కారాలు2025 విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ భారత నాగరికత పరిణామ క్రమంలో చేనేతకు శతాబ్దాల చరిత్ర ఉందని పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రాంతీయ ప్రత్యేకతలను ప్రతిబింబించే గొప్ప వారసత్వంగా చేనేత రంగం నిలిచిందన్నారు. భారతదేశంలోని విభిన్న




3

## డీఎస్సీపై జగన్ విమర్శల వెల్లువ

- -సీబీఐ విచారణకు ఎందుకు భయమని ప్రశ్న
- -నిరుద్యోగుల నిరసనలపై దాడుల ఆరోపణ
- -మూడు కీలక డిమాండ్లు చేసిన వైసీపీ అధినేత



తాడేపల్లి, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): డీఎస్సీ 2025 ప్రశ్నాపత్రం లీకేజీ, నియామకాల్లో అక్రమాల ఆరోపణలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం నిర్బంధ చర్యలకు దిగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కాపాడేందుకే 3

# నీట్ లీక్‌లో నిపుణుల పాత్ర

మెదటి పేజీ తరువాయి



కోచింగ్ కేంద్రాలకు చేరవేసినట్లు దర్యాప్తులో తేలింది. డిజిటల్ మార్గాలను వినియోగించకుండా వ్యక్తిగత పరిచయాల ద్వారానే సమాచారాన్ని అందించినట్లు గుర్తించారు. ఈ విధంగా ఆధారాలు మిగలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వ్యవహరించినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. లీకైన ప్రశ్నలను కోచింగ్ తరగతుల్లో విద్యార్థులతో సాధన చేయించినట్లు సీబీఐ తెలిపింది. సులభంగా గుర్తుంచుకోగల ప్రశ్నలను ముందుగా కంఠస్థం చేసుకుని, తరువాత హోటల్ గదుల్లో కాగితాలపై రాసేవారని దర్యాప్తులో తేలింది. విద్యార్థుల విజయశాతం పెంచడం, ఆర్థిక లాభాలు పొందడం ప్రధాన లక్ష్యాలుగా ఈ కుట్ర సాగినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో పరీక్ష నిర్వహణ సంస్థ భద్రతా వ్యవస్థలో కూడా లోపాలు ఉన్నట్లు సీబీఐ గుర్తించింది. పరీక్షా కేంద్రాల్లో తనిఖీలు, భద్రతా పరిశీలనలు సమర్థవంతంగా జరగలేదని నివేదికలో పేర్కొంది. ముఖ్య నిందితుల్లో ఒకరైన కులకర్ణి మూడు ప్రశ్నపత్రాల సమితులకు సంబంధించిన అనువాద బాధ్యతలు నిర్వహించాడని, కేవలం మూడు రోజుల్లో 135 ప్రశ్నలను అనువదించినట్లు వెల్లడించింది. కేసులో ఇప్పటివరకు మొత్తం 13 మందిని అరెస్టు చేసినట్లు సీబీఐ తెలిపింది. వీరిలో సబ్జెక్టు నిపుణులు, కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు, మధ్యవర్తులు, లీకేజీ ద్వారా లబ్ధి పొందిన విద్యార్థులు ఉన్నారు. దర్యాప్తులో భాగంగా 360 మంది సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, సుమారు 20 వేల పేజీల ఆధారాలను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టుకు సమర్పించింది. ప్రస్తుతం నిందితులందరూ న్యాయపరమైన నిర్బంధంలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# సంగారెడ్డిలో శాఖల పనితీరుపై సమీక్ష

మెదటి పేజీ తరువాయి



సంగారెడ్డి, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్యం, విద్య, సాగునీరు, తాగునీరు, వ్యవసాయం, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ శాఖల్లో అమలవుతున్న కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. వైద్య ఆరోగ్య సేవల బలోపేతంపై ప్రత్యేకంగా చర్చించిన మంత్రి, జోగిపేట ఏరియా ఆసుపత్రిలో డ్యూటీ వైద్యుడి స్థానంలో నకిలీ వైద్యుడు విధులు నిర్వహించిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ నుంచి వివరణ కోరారు. కంకోల్, సింగీతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం, బర్దిపూర్, సుల్తాన్‌పూర్, నేరడిగుంట ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల పరిస్థితిని సమీక్షించిన మంత్రి, మందులు, వైద్య పరికరాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంగారెడ్డి నర్సింగ్ కళాశాల, పటాన్‌చెరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, జహీరాబాద్ ఎంసీహెచ్‌ను త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన మంత్రి, ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కేజీబీవీలు, మోడల్ పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని చెప్పారు. సంక్షేమ హాస్టళ్ల పనితీరును కూడా సమీక్షించి, భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డుల పంపిణీ అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి పర్యటన నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిపై సమీక్షించిన మంత్రి, మంజీర, సింగూరు జలాశయాల్లో నీటి నిల్వలు, సరఫరా వ్యవస్థ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలతో పాటు సంబంధిత గ్రామాలు, మున్సిపాలిటీలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# వర్షంలోనూ ప్రజల మధ్య మంత్రి

మెదటి పేజీ తరువాయి



ఖమ్మం, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): వర్షం కురుస్తున్నా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయిగణేష్ నగర్, ఇందిరమ్మ కాలనీలలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌తో కలిసి వార్డుల్లో పర్యటించిన మంత్రి స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. గ్రామ పంచాయతీల కలయికగా ఏర్పడిన ఈ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తుమ్మ చెట్ల తొలగింపు, తాగునీటి సరఫరా మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాల కోసం ప్రజలు సమర్పించిన వినతులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి పేర్కొన్నారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణతో పనుల్లో నాణ్యతను కాపాడాలని సూచించారు.పర్యటనలో భాగంగా సాయిగణేష్ నగర్‌లోని ఓ చిన్న టీ దుకాణం వద్ద మంత్రి ఆగి స్థానికులతో కలిసి టీ తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, వర్షపు నీటి నిల్వ వంటి అంశాలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా పాలనను మరింత ప్రజలకు చేరువ చేస్తున్నామని మంత్రి తెలిపారు

# ముల్లపెరియార్‌పై సీఎం వివరణ

మెదటి పేజీ తరువాయి




చెన్నై, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు ముఖ్యమంత్రి ఎస్. జోసెఫ్ విజయ్ రాష్ట్ర శాసనసభలో ముల్లపెరియార్ ఆనకట్ట అంశం, కావేరీ డెల్టా ప్రాంతంలోని కురువై సాగుపై ప్రభావానికి సంబంధించిన ప్రత్యేక చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభకు వివరించారు. ముల్లపెరియార్ ఆనకట్ట వ్యవహారంలో తమిళనాడు ప్రభుత్వ వైఖరి, చేపట్టిన చర్యలపై ముఖ్యమంత్రి సమగ్ర వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు.కావేరీ డెల్టా ప్రాంత రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కురువై పంట సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సాగునీటి లభ్యత, రైతుల అవసరాలను పరిశీలిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కురువై పంట సాగు చేసిన రైతులకు ప్రత్యేక కొనుగోలు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు చేసే ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు.రైతుల ఆదాయాన్ని పెంచడం, సాగు వ్యయ భారం తగ్గించడం లక్ష్యంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముల్లపెరియార్ ఆనకట్ట అంశంతో పాటు కావేరీ డెల్టా ప్రాంత వ్యవసాయ ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు కొనసాగిస్తుందని ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సభలో వెల్లడించారు.

# చేనేత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో రాష్ట్రస్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత రంగ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యంతో పనిచేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కారాలకు ఎంపికైన కళాకారులను ఘనంగా సత్కరించారు. చేనేత రంగానికి విశేష సేవలు అందించిన వారికి పురస్కారాలు అందజేసి అభినందించారు. చేనేత కళాకారుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా ఈ రంగానికి మరింత గుర్తింపు తీసుకురావచ్చని మంత్రి పేర్కొన్నారు.అనంతరం పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ఏర్పాటు చేసిన 100కు పైగా స్టాల్స్‌ను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. సంప్రదాయ చేనేత నైపుణ్యంతో రూపొందించిన చీరలు, వస్త్రాలు, గృహోపకరణాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన ఆగస్టు 7 నుంచి 16 వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన తుమ్మల నాగేశ్వరరావు, చేనేత అనేది కేవలం ఉపాధి రంగం మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయం, వారసత్వానికి ప్రతీక అని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ కళను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అంతరించిపోతున్న సంప్రదాయ చేనేత కళలకు పునర్వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తెలంగాణ చేనేత ఉత్పత్తులు దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు. గద్వాల చీరలు, పోచంపల్లి ఇక్కత్, నారాయణపేట వస్త్రాలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ బెడ్‌షీట్లు తెలంగాణకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని చెప్పారు. సంప్రదాయ చేనేతకు ఆధునిక మార్కెట్ అవకాశాలను కల్పిస్తూ ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. నేతన్న పొదుపు పథకం, నేతన్నకు భద్రత పథకం, చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల కుటుంబాలకు భద్రత, ఉపాధి, ఆదాయ వృద్ధి కల్పించడమే ప్రభుత్వ పరమావధి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ, జౌళి శాఖ అధికారులు, టెస్కో ప్రతినిధులు, చేనేత సహకార సంఘాల నాయకులు, అవార్డు గ్రహీతలు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు

# టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్‌గా కిరణ్ కుమార్

మెదటి పేజీ తరువాయి



విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గోదావరి జలాలు, బనకచర్ల అంశాల్లో తెలంగాణ హక్కులను కాపాడేందుకు కేంద్రంతో పోరాడి రాష్ట్ర ప్రయోజనాలను రక్షించినట్లు తెలిపారు. ప్రజల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని కిరణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ భవిష్యత్తు కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు.

## చేనేతకు రాష్ట్రపతి ప్రశంసలు




ప్రాంతాల కళాత్మక నైపుణ్యాన్ని చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయని రాష్ట్రపతి తెలిపారు. ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన నేసిన వస్త్రాలు భారత వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. సంప్రదాయ చేనేత కళలను ఆధునిక రూపకల్పనలతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమర్థవంతమైన బ్రాండింగ్, అంతర్జాతీయ మార్కెట్ అనుసంధానం ద్వారా చేనేత ఉత్పత్తులకు మరింత విస్తృత అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. యువ పారిశ్రామికవేత్తలు, రూపకర్తలు, నవ్య ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు చేనేత రంగంలో కొత్త అవకాశాలను సృష్టించగలవని రాష్ట్రపతి సూచించారు. సాంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దితే భారత చేనేత ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందుతుందన్నారు. చేనేత రంగం లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పించడంతో పాటు దేశ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తున్నదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. చేనేత కళాకారుల కృషి దేశ గర్వకారణమని కొనియాడుతూ, వారి సేవలను గుర్తించి పురస్కారాల ద్వారా గౌరవించడం సంతోషకరమని తెలిపారు.

## డీఎస్సీపై జగన్ విమర్శల వెల్లువ




ప్రభుత్వం ఇంత తీవ్రంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని చెబుతున్న ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. విడుదల చేసిన ప్రకటనలో జగన్ మాట్లాడుతూ, డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ విజయవాడలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలపై అధికార పార్టీ నాయకులు దాడి చేశారని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే శిబిరాలను ధ్వంసం చేసి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సహా నిరుద్యోగ యువతపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడులు జరిగాయని పేర్కొన్నారు. మహిళలపైనా దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసన శిబిరాలపై నిర్బంధకాండ కొనసాగుతోందని జగన్ అన్నారు. చిలకలూరిపేట, కనిగిరి, యాడికి, తాడిపత్రి, పలమనేరు, రేపల్లె, గుంటూరు, పొన్నూరు, వేమూరు, మాచర్ల, గురజాల, కందుకూరు, బాపట్ల తదితర ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలను అడ్డుకోవడంతో పాటు నాయకులను అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. శాంతియుతంగా ప్రశ్నించే హక్కును కూడా నిరుద్యోగులకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ ప్రక్రియపై ప్రభుత్వం పారదర్శకత ఉందని చెబుతున్న నేపథ్యంలో సీబీఐ విచారణకు అంగీకరించడంలో ఇబ్బంది ఏమిటని జగన్ ప్రశ్నించారు. నిజంగా ఎలాంటి అక్రమాలు జరగకపోతే స్వతంత్ర దర్యాప్తుకు ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు ఉంచారు. డీఎస్సీ నియామకాల వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని, విద్యా దీవెన, వసతి దీవెన కింద పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 9,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3,000 చొప్పున నిరుద్యోగ భృతిని గత బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. దీక్షా శిబిరాలను ధ్వంసం చేయడం, అరెస్టులు చేయించడం ద్వారా వాస్తవాలను దాచలేరని జగన్ పేర్కొన్నారు. డీఎస్సీ వ్యవహారంలో నిజాలు వెలుగులోకి వచ్చే వరకు, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## 23వ రాష్ట్ర స్థాయి ర్యాంక్లో శివారెడ్డిపల్లి విద్యార్థిని



దోమ//ప్రజాప్రతినిధి, (ఆగష్టు 7):దోమ మండల పరిధిలోని శివారెడ్డి పల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన ధర్పల్లి నర్సింలు కుమార్తె అశ్విని తెలంగాణ కమాన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ యంఎస్సి ఫిజిక్స్ (టిజిసిపిజిఈటి-2026) విభాగంలో రాష్ట్ర స్థాయిలో 23వ ర్యాంక్ సాధించింది.ఆ విద్యార్థినిని శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితేనే ఉన్నత శిఖరాలు అవరోదిస్తారని,అదేవిధంగా విద్యార్థి అశ్విని కూడా శివారెడ్డిపల్లి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు గుడాటి శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్థులు,విద్యార్థి తల్లి తండ్రులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రైతులకు సాగునీరు అందించే బాధ్యత లేదా?

మనప్రజాప్రతినిధి// మనకొండూరు తేదీ 07 ఆగస్టు :ఇల్లంతకుంట మండల కేంద్రంలో మీడియా సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఇల్లంతకుంట,బెజ్జంకి, గన్నేరువరం మండలానికి సాగునీరు తాగునీరు కావాలంటే శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుండి అనంతగిరి పంప్ హౌస్ వెంటనే ఆన్ చేసి అనంతగిరి అన్నపూర్ణ జలాశయాన్ని నింపి ఈ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇవ్వవలసిన



బాధ్యత స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు బాధ్యత లేదా అన్నారు.అన్నపూర్ణ జలాశయం నింపి అనంతారం ప్రాజెక్టు ను కూడా నింపినట్లైతే బిక్క వాగు పరిసర ప్రాంత ప్రజలందరికీ కూడా సాగునీరు తాగునీరు అందుతుంది అన్నారు.ఎమ్మెల్యే అన్నపూర్ణ జలాశయాన్ని నింపనట్లయితే రైతులందరికీ కలుపుకొని మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాదయాత్ర చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పోత్తూరు గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, పోత్తూరు గ్రామ ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, వార్డు సభ్యులు తోడేటి సతీష్, ఏనుగుల మమత, నవీన్ కుమార్ నాయకులు మహంకాళి బాబు, కిట్టు,గుంటి అంజి, బండారి మహేష్,సిద్ధం నరసయ్య, పట్నం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



నేరేడుచర్ల: ( ప్రజా ప్రతినిధి దినపత్రిక )లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుల షేక్ యూసుఫ్ అధ్యక్షతన, 14వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వరరావు సౌజన్యంతో ఈరోజు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, పేద, నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే గొప్ప ఆశయంతో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆసుపత్రి ద్వారా పేదలకు ఉచిత కంటి పరీక్షలు, వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడం లయన్స్ క్లబ్‌కు గర్వకారణమని అన్నారు.లయన్స్ క్లబ్ అందిస్తున్న ఈ ఉచిత వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమాజంలోని పేద, నిరుపేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ చామంతి, రాజు ,సరిత , క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, బాల వెంకటేశ్వర్లు, +మీ కోఆర్డినేటర్, లాయర్ విశ్వనాథం, అడ్వైజర్ కమిటీ మెంబర్ కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, రూపావత్ బాలు మహేంద్ర, భరత్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువు ఎదుగుదలకు దోహదం...సూపర్వైజర్ సంధ్య




మన ప్రజాప్రతినిధి// మిర్యాలగూడ ఆగస్టు 7 మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు సిడిపిఓ పి. వేణుగోపాల్ రావు ఆదేశానుసారం ప్రపంచ తల్లిపాల దినోత్సవం శుక్రవారం అన్నారం సెక్టార్ లోని జంకుతండ గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతు తండా అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సంధ్య మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు ఎదుగుదలకు దోహదపడుతుందని అన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అందించి శిశువు ఎదుగుదలకు రోగ నిరోధక శక్తి దోహదపడేలా తల్లి చర్యలు తీసుకోవాలని కోరారు. శిశు పుట్టిన దగ్గర నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు అందిస్తే శిశువు ఎదుగుదల బాగుంటుందని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లక్ష్మీ మహిళలు పాల్గొన్నారు

## దొంగల ముఠాలపై ఉక్కు పాదం

-నేరం జరిగిన 24 గంటల్లోనే దొంగలను అరెస్ట్ చేసిన సదాశివపేట పోలీసులు




సదాశివపేట మండల్ రిపోర్టర్ ఆగష్టు 07 (మన ప్రజా ప్రతినిధి) :బుధవారం రోజు సదాశివపేట మండలం ముబారఖ్ పూర్(ఏ) గ్రామానికి చెందిన మంగలి మల్లమ్మ బుధవారం మార్కెట్లో కూరగాయలు కొనడానికి వచ్చినప్పుడు ఒక గుర్తు తెలియని ఆడమనిషి ఆమెతో పరిచయం పెంచుకొని మార్కెట్ అయిపోయిన తర్వాత మల్లమ్మ ఇంటికి వెళుతున్న సమయంలో ఒక మగ వ్యక్తి మరియు ఆడ వ్యక్తి వచ్చి మల్లమ్మను కళ్ళ కాంపౌండ్లు తీసుకువెళ్లి కళ్ళు తాగిన తర్వాత బైక్ పైన ఎక్కించుకొని ఇంటి దగ్గర దింపి వేస్తామని మాయమాటలు చెప్పి ఆమెను సదాశివపేట నుంచి ముబారక్పూర్ ఏ గ్రామానికి బైక్ పై తీసుకెళ్తూ వెల్టూర్ దాటిన తర్వాత ఒక నిర్మానుష్య ప్రాంతంలో బైక్ను ఆపి ఆమెను బైక్ దిగమని చెప్పి ఆమె ముఖంపై స్ప్రే కొట్టి ఆమె స్పృహ తప్పి పడిపోగానే ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును తీసుకొని పారిపోయినారు. ఇట్టి విషయం పై వెంటనే సదాశివపేట పట్టణ ఇన్స్పెక్టర్ ఐ.వెంకటేష్ కేసు నమోదు చేసి దానిని చేదించడానికి స్ఐ లక్ష్మారెడ్డి.అద్వర్యంలో క్రైమ్ టీం ని ఏర్పాటుచేసి నిందుతులను 24 గంటల్లో అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యనైనది విచారణలో తెలిసిన ఏమనగా మునిపల్లి మండలం పెద్ద గోపులారం గ్రామానికి చెందిన కొత్త గొల్ల బాబు, కొత్తగొల్ల కవిత ఇద్దరు భార్యాభర్తలు కలిసి బుధవారం సాయంత్రం మార్కెట్లో కి వెళ్ళిన తర్వాత నింధితురాలు కవిత బాధితురాలు మల్లమ్మ తో పరిచయం పెంచుకొని కవిత వాళ్లది వెల్టూర్ గ్రామం అని చెప్పి వాళ్ల భర్తకి పరిచయం చేయించింది. వీళ్లు ముగ్గురు కలిసి కళ్ళు కాంపౌండ్ లో కల్లు తాగి బయటికి వస్తుండగా మల్లమ్మ వారి గ్రామం ముబారక్ పూర్ వెళ్ళుటకు ఆటో స్టాండ్ వైపు వెళుతుండగా బాబు మరియు కవిత ఇద్దరు కలిసి మేము వెల్టూర్ వరకు వెళ్తున్నాము నిన్ను అక్కడి వరకు తీసుకువెళ్తాము అని చెప్పి ఆమెను మధ్యలో కూర్చున్న పెట్టుకొని వెల్టూరు గ్రామం దాటిన తర్వాత ఒక నిర్మానుష్య ప్రాంతంలో బైక్ ని ఆపి మల్లమ్మను బైక్ పై నుండి కిందకు దింపి ఆమె ముఖంపై స్ప్రే కొట్టి ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్ళినారు. అక్కడి నుండి వారు వారి స్వగ్రామమైన పెద్ద గోపులారం గ్రామానికి వెళ్ళినారు. విషయం తెలిసిన వెంటనే ఇన్స్పెక్టర్ క్రైమ్ టీమ్ ని ఏర్పాటు చెసి పట్టణంలో ఉన్న ప్రతి సీసీ కెమెరా రాలను జల్లెడ పట్టి నిందుతులను గుర్తించి వారిని అరెస్టు చేసి రిమాండ్ కి తరిలించారు. ఈ కేసులో బాగంగా భాదితురాలు యొక్క 3 తులాల బంగారు గొలుసు, నింధితులు వినియోగించనా ద్విచక్ర వాహనం మరియు ఒజూఖతీఎ సీజ్ చేసినట్లు తెలిపారు.ఇట్టి కేసులో కీలకంగా వ్యవహరించి 24 గంటల్లోనే నిందుతులను పట్టుకునందుకు ఇన్స్పెక్టర్ డి.వెంకటేష్ దర్యాప్తు అదికారి స్ఐ లక్ష్మారెడ్డి గారిని మరియు క్రైమ్ టీమ్ సిబ్బంది హెచ్ రామకృష్ణ, పీసీ వెంకటేశం, అమానుల్లా , నహిద్ పాషా లను అబినందించి రివార్డ్ కొరకు సిఫారస్సు చెయ్యనైనది.

## విద్యే భవిష్యత్తుకు పునాది



మనప్రజాప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు7:మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేసి వారి ఉన్నత విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది ప్రతి విద్యార్థి విద్యను ఆయుధంగా మలుచుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా ఎదగాలి. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు అనంతరం కౌన్సిలర్ శ్రీమతి నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దేది విద్య మాత్రమే లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతో చదివితే ఏ రంగంలోనైనా విజయ శిఖరాలను అధిరోహించవచ్చు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చేలా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు అలాగే ఎన్‌వీఆర్ ఫౌండేషన్ నూకల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ నూకల వేణుగోపాల్ రెడ్డి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ ఉచిత విద్యా సహాయం వేసవి శిబిరాల నిర్వహణ క్రీడా ప్రతిభను వెలికితీసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో ట్రస్ట్ సమాజంలో విశిష్ట గుర్తింపు పొందిందన్నారు భవిష్యత్తులో కూడా విద్యక్రీడలు యువత అభివృద్ధి సామాజిక సంక్షేమ రంగాల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మా నాయక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్‌వీఆర్ ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ముగ్గురు బాలురు అదృశ్యం...

## రామాయంపేటలో కలకలం!







మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 7: రాత్రి వరకు కాలనీలో కలిసి ఆడుకున్న ముగ్గురు బాలురు ఒక్కసారిగా కనిపించకుండా పోవడంతో రామాయంపేటలో తీవ్ర కలకలం రేగింది. ఎప్పటిలాగే ఆటలాడుకుంటారని భావించిన తల్లిదండ్రులకు.. ఆ తర్వాత వారి జాడ లేకపోవడంతో గుండెల్లో గుబులు మొదలైంది. ముగ్గురు బాలురు ఎక్కడికి వెళ్లారు? ఏం జరిగింది? అన్నది ప్రస్తుతం మిస్టరీగా మారింది.రామాయంపేట కేసీఆర్ కాలనీకి చెందిన మెక్కొండ అశ్విని అలియాస్ సోనీ, భర్త వెంకటేష్ దంపతుల కుమారుడు ధనుష్ (13) రామాయంపేట ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. అదే కాలనీకి చెందిన ఆరే గీత కుమారుడు మనోజ్ (13) 8వ తరగతి, రూబీనా కుమారుడు షేక్ సమీర్ (13) 9వ తరగతి చదువుతున్నారు.ఈ ముగ్గురు బాలురు ఆగస్టు 6న రాత్రి 9 గంటల వరకు కేసీఆర్ కాలనీలో కలిసి ఆడుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ తర్వాత ఎవరికీ చెప్పకుండా ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మెక్కొండ అశ్విని రామాయంపేట పోలీసులను ఆశ్రయించారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురు బాలుర ఆచూకీ కోసం దర్యాప్తు ప్రారంభించారు. బాలురు ఎక్కడికి వెళ్లారు, ఎవరితోనైనా వెళ్లారా, వారి అదృశ్యానికి కారణమేంటి అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి ముగ్గురు బాలురకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన వారు వెంటనే రామాయంపేట ఎస్ఐ లేదా సీఐకి సమాచారం అందించాలని పోలీసులు కోరారు. చిన్నారులు క్షేమంగా తిరిగి రావాలని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా ఎదురుచూస్తున్నారు.

# మద్యం సేవిస్తూ వ్యక్తి మృతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అల్లాదుర్గం: వైన్స్ షాప్ వద్దవ్యక్తి మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం మండలంలో చోటు చేసుకుంది . ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చేవెళ్ళ గ్రామానికి చెందిన రాయపోల్ల వీరప్ప (48) అల్లాదుర్గం లోని వినాయక వైన్స్ పర్మిట్ రూంలోమద్యం సేవించడానికి వచ్చి అక్కడేమృతిచెందాడు. అక్కడ ఉన్న స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు. వైద్య సిబ్బంది వచ్చి పరిశీలించగా వీరప్ప మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతుడి కుమారుడు మల్లికార్జున్ తన తండ్రి వీరప్ప కల్తీ మద్యం తోనే మృతి చెందినట్లు ఫిర్యాదు చేశాడు. మృతుడి కుమారుడు మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

# బోనాల పండుగను జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించిన అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కలెక్టరేట్:తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢమాసంలో గ్రామ దేవతలకు భక్తి శ్రద్దలతో జరుపుకునే రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని భువనేశ్వరీ మాత ఆలయంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కలిసి పండుగను వేడుకగా జరుపుకున్నారు. పోతరాజులతో కలిసి అధికారులు,సిబ్బంది ఎంతో ఉత్సహాంగా నృత్యవిన్యాసాలతో పాటు డప్పు వాయిద్యాల మధ్య భోనాలను కార్యాలయం నుండి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మహిళా సిబ్బంది అత్యంత భక్తి శ్రద్దలతో బోనాలను అమ్మవారికి సమర్పించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమైన హోంమంత్రి



అనకాపల్లి, ఆగస్టు 7 (మనప్రజాప్రతినిధి): అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఒడ్డిమెట్ట గ్రామంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. “రెండు ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి” కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పర్యటన సందర్భంగా వినాయక, ఆంజనేయస్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాలపై

# శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవం!



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, ఆగస్టు 7 :మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలో ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోతోంది. రాబోయే ఆదివారం నాడు ఎంతో ఘనంగా నిర్వహించనున్న చేగుంట లో కొలువైన శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవానికి గ్రామం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పండగ వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దేందుకు చేగుంట పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో గ్రామంలోని మెదక్ రోడ్డును రంగురంగుల విద్యుత్ దీపాలు, భారీ ఎల్ఈడీ తోరణాలు, సుందరమైన స్వాగత ద్వారాలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు.రాత్రి వేళల్లో విద్యుత్ కాంతుల నడుమ మెదక్ రోడ్డు కాంతులీనుతూ కంటికి విందుగొలుపుతోంది. దీనికి తోడు ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన మైకుల ద్వారా మార్మోగుతున్న భక్తి పాటలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత రెట్టింపు చేస్తున్నాయి. ఆదివారం జరిగే ఈ జాతర మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో, గ్రామ పంచాయతీ పాలకవర్గం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అమ్మవారి కృపాకటాక్షాల కోసం గ్రామ ప్రజలు, భక్తులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# దోమల నివారణ అవగాహన సదస్సులో కమిషనర్ రామలింగం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాలమేరకు కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం గారి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంటమాలజీ విభాగం వారు దోమల నివారణ అవగాహన (ఫ్రైడే-డ్రైడే) కార్యక్రమం కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్, వైయస్సార్ నగర్ ఇంటింటికి దోమ కాటు వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ దోమలు వృద్ధి చెందు నీరు నిల్వ ఉండే పాత్రలను తొలగించడం, మరియు గవర్నమెంట్ హై స్కూల్ లో దోమకాటు వ్యాధులపై అవగాహన (దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా) కార్యక్రమం చేపట్టడం జరిగినది,ఈ కార్యక్రమంలో ఏఈ భాస్కర్, తిరుపతి రాజ్ ,వార్డ్ ఎంటమాలజీ సూపర్వైజర్లు , శ్రీనివాస్, స్వామి.మరియు కాలనీ సభ్యులు,ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# జోన్ కమిషనర్ రాధిక గుప్త ఐఏఎస్ ని కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోన్ కమిషనర్ రాధిక గుప్త (ఐఏఎస్) ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు,పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించి, పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ,అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15 సంవత్సరాల కల నెరవేర్చిన... ఆరో వార్డు కౌన్సిలర్ ఆడోత్ అశోక్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు7: మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6వార్డ్ లో వివేకానంద నగర్ కాలనీవాసుల కల సహకారం చేసిన నూకల వేణుగోపాల్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ ఆడొత్ అశోక్ ఇచ్చిన మాట ప్రకారం 15 సంవత్సరాలుగా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల పరిస్థితి చూసి బైపాస్ నుండి లేఅవుట్ వన్ ఎన్ఎస్పి కెనాల్ వరకు డబల్ బి టి రోడ్ సాంక్షన్ చేయించినందుకు వివేకానంద కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అంబటి వెంకటకృష్ణ నాగు నాయక్ లక్ష్మారెడ్డి పల్లెభాస్కర్ మస్తాన్ కొమ్ముకోటి తదితరులు పాల్గొనడం జరిగింది